RNI NO: TELTEL/2016/73311
www.samasamajam.in

బుధ వారం
10-1-2024
సంపుటి - 09,
సంచిక - 427
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra P

CEO & Editor : G. PRUDHVIRAJ

# సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY
జాతీయ తెలుగు వార్త పత్రిక

❍ Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

## విడతల వారీగా రైతుబంధు అమలు

### ఎకరా, రెండెకరాల వారికి ముందుగా చెల్లింపు

ఫార్ములా రేస్‌తో వచ్చే లాభం లేదు
110 కోట్లు రాష్ట్ర ధనం వృధా చేశారు
ఫార్ములాపై ఐఎఎస్ అరవింద్ కుమార్‌కు నోటీసులు
వెల్లడించిన డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్,జనవరి9(సమసమాజం):** విడతలవారీగా రైతుబంధును అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రైతుబంధుకి రోజు వారీగా నిధులు విడుదల చేస్తామన్నారు. ఒక ఎకరం వరకు రైతు బంధు అకౌంట్స్‌లో జమ అయ్యిందని.. 2 ఎకరాల వారికి రైతు బంధు పడుతోందని తెలిపారు. విడుతల వారీగా నిధులు విడుదల చేసి రైతు బంధు ఇస్తామని 3వ పేజీలో...

## ప్రయాణికులకు ఇండిగో షాక్

### భారీగా పెరిగిన సీటు ఎంపిక ధరలు



**న్యూఢిల్లీ,జనవరి9(సమసమాజం):** దేశీయ విమానయాన దిగ్గజ సంస్థ ఇండిగో తన ప్రయాణికులకు షాకిచ్చింది. విమానాల్లో సీటు ఎంపిక ఛార్జీలను భారీగా పెంచేసింది. ఇండిగో విమానాల్లో ఎక్కువ లెగ్ రూమ్ ఉండే ముందు సీట్ల ఎంపిక కోసం ఏకంగా రూ.2,000 వరకూ ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు 3వ పేజీలో...

## దరఖాస్తుల కంప్యూటీకరణతో జాప్యం: బండి



**రాజన్న సిరిసిల్ల,జనవరి9(సమసమాజం):** అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ, కంప్యూటరీకరణ, క్షేత్రస్థాయి పరిశీలన పేరుతో కాలయాపన చేస్తోందని ఎంపీ బండి సంజయ్ కుమార్ విమర్శించారు. షెడ్యూల్ 3వ పేజీలో...

## ప్రజాపాలన దరఖాస్తుల రోడ్డుపాలు

### నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరి సస్పెన్షన్

ఘటనపై ఆరా తీసిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్,జనవరి9(సమసమాజం):** ప్రజాపాలన దరఖాస్తుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఘటనపై తెలంగాణ ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. బాలానగర్ ఫ్లై ఓవర్‌పై పడిపోయిన అభయ హస్తం దరఖాస్తుల ట్రాన్స్‌పోర్టు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై బల్దియా చర్యలకు దిగింది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు అందించాలని డిప్యూటీ జోనల్ కమిషనర్‌ను 3వ పేజీలో...

## ప్రజలు బిఆర్ఎస్‌ను తిరస్కరించలే

ఖమ్మం లాంటి జిల్లాల్లోనే సమస్య
11 స్థానాల్లో తక్కువ మెజార్టీతో ఓడాం
ఖమ్మం నియోజకవర్గ సమీక్షలో కెటిఆర్



**హైదరాబాద్,జనవరి9(సమసమాజం):** ఖమ్మం వంటి ఒకటి రెండు జిల్లాల్లో తప్పితే ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని పూర్తిగా తిరస్కరించలేదని ఎమ్మెల్యే కేటీఆర్ పేర్కొన్నారు. నేడు 3వ పేజీలో...

# కాంగ్రెస్ పాలనలో వేధింపులు మొదలైనయ్

### కెసిఆర్ తలుచుకుంటే కాంగ్రెస్ నేతలు జైల్లో ఉండేవారు

ఖమ్మం సమీక్షలో సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్,జనవరి9(సమసమాజం):** మాజీ సీఎం కేసీఆర్‌కు పని తనం తప్ప పగతననీ తెలియదని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంగళవారం నాడు తెలంగాణ భవన్‌లో ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఖమ్మం ఎంపీ స్థానంపై చర్చించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలు పెరిగాయని మండిపడ్డారు. కేసీఆర్ కక్ష సాధింపు చర్యలకు పూనుకుని ఉంటే కాంగ్రెస్ నేతలు జైళ్లలో ఉండే వారని చెప్పారు. కాంగ్రెస్ అన్నిటికీ వంద రోజుల డెడ్ లైన్ పెడుతోందని ఎద్దేవా చేశారు. వందరోజుల తర్వాత ప్రజలే కాంగ్రెస్‌పై చీటింగ్ కేసులు పెడతారన్నారు. ఖమ్మం కాంగ్రెస్‌లో మూడు గ్రూపులు ఉన్నాయని చెప్పారు. ఒకటి వైఎస్సార్ కాంగ్రెస్, ఒకటీ టీడీపీ కాంగ్రెస్, ఇంకోటి ఒరిజినల్ కాంగ్రెస్ అని హరీశ్‌రావు సెటైర్లు వేశారు. ఖమ్మం లాంటి ఒకటి రెండు జిల్లాల్లో తప్పితే ప్రజలు బీఆర్ఎస్ పార్టీని పూర్తిగా తిరస్కరించలేదని, అందుకు అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన ఫలితాలే నిదర్శనమని అన్నారు. కొన్ని స్థానాలను వివిధ కారణాలతో కోల్పోయామని అన్నారు. ఆ కారణాలు 3వ పేజీలో...

# కాళేశ్వరం అవినీతిపై విజిలెన్స్ విచారణ



- మేడిగడ్డ కుంగుబాటుపై ఆరా
- ఇంజనీర్ కార్యాలయంలో సోదాలు

**హైదరాబాద్,జనవరి9(సమసమాజం):** కాళేశ్వరంలో అవినీతిపై విచారణ చేయిస్తామని కొద్ది రోజులుగా ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు కార్యరూపంలోకి వచ్చాయి. ముందస్తుగా మేడిగడ్డ కుంగుబాటుపై విచారణను విజిలెన్స్ కు అప్పగించారు. జలసౌధలోని ఇంజనీర్ ఇన్ చీఫ్ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు సోదాలు చేస్తున్నారు. మేడిగడ్డ కుంగుబాటుకు కారణాలేమిటో తేల్చాలని విజిలెన్స్ ను ఆదేశించామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మొత్తం పన్నెండు చోట్ల సోదాలు జరుగుతున్నాయని చెప్పారు. మేడిగడ్డ కుంగుబాటుకు కారణాలు.. ఇతర అంశాలను తేల్చాలని ఆదేశాల్లో పేర్కొన్నట్లుగా తెలిపారు. జ్యుడిషియల్ ఎంక్వయిరీ చేసేందుకు సిద్ధం అవుతున్న తరుణంలో ఆలోపు బ్యారేజీ కుంగుబాటుకు కారణాలు, బాధ్యులైన 3వ పేజీలో...

## పాలమూరు-రంగారెడ్డిని ఆపొద్దు

- ఇప్పటికే 90శాతం పనులు పూర్తి చేశాం
- ముందుగా రాయలసీమ సంగమేశ్వరను ఆపాలి
- ప్రధానితో మాట్లాడి జాతీయహోదా తేవాలి
- మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత



**మహబూబ్‌నగర్,జనవరి9(సమసమాజం):** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం టెండర్లను రద్దు చేయాలనే ఆలోచనను పక్కనపెట్టి ఆ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయడంపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్టు టెండర్లను రద్దుచేసి మళ్లీ టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని, టెండర్లను రద్దు చేసి మళ్లీ పిలువడం ఎందుకో ప్రజలకు చెప్పాలన్నారు. దీనిపై అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. డిజైన్ మార్చకపోయినా, ఆయకట్టు పెంచకపోయినా టెండర్లను ఎందుకు రద్దు చేస్తున్నారని ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కోసం కేంద్ర ప్రభుత్వంపై సీఎం ఒత్తిడి 3వ పేజీలో...

## షకీల్ కొడుకు సోహైల్‌కు ఊరట



అరెస్ట్ చేయొద్దంటూ హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్,జనవరి9(సమసమాజం):** ర్యాష్ డ్రైవింగ్ కేసులో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కొడుకు సోహైల్‌ను అరెస్ట్ చెయ్యొద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. ఈ నెల 17న సోహైల్ పోలీసుల ముందు హాజరు కావాలని తెలిపింది. పంజాగుట్ట ప్రజాభవన్ వద్ద తనపై నమోదైన ర్యాష్ డ్రైవింగ్ కేసు కేసు కొట్టివేయాలని సోహైల్ వేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు మంగళవారం విచారించింది. ర్యాష్ డ్రైవింగ్ కేసుకే తన క్లయింట్‌పై లుక్ అవుట్ నోటీసు జారీ చేశారని సోహైల్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. సోహైల్ 15 కేసులు ఉన్నట్టు చూపించారన్నారు. అయితే చేయని తప్పుకి దుబాయ్ ఎందుకు పారిపోయారని హైకోర్టు ప్రశ్నించింది. తప్పుడు కేసు పెట్టి ఎక్కడ అరెస్ట్ చేస్తారో అనే భయంతోనే సోహైల్ దుబాయ్ వెళ్లాడని న్యాయవాది కోర్టుకు 3వ పేజీలో...

## భర్తతో చట్నీ గొడవ

### ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న భార్య



**హైదరాబాద్,జనవరి9(సమసమాజం):** భర్తతో గొడవతో మానసికంగా కుంగిపోయిన కారు డ్రైవర్ భార్య ఆత్మహత్య చేసుకుంది. ఇంట్లోనే ఫ్యానుకు ఉరివేసుకుంది. ఆత్మహత్య చేసుకుం టున్నట్టు భర్తకు ఫోన్ చేసి..ఉరివేసుకుందని సమాచారం. ఈ సంఘటన హైదరాబాద్ బంజారాహిల్స్ పరిధిలో జరిగింది.ఖమ్మం జిల్లాకు చెందిన రమణ సినిమా నిర్మాత బండ్ల దగ్గర కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతని భార్య చందన ఓ జ్యువెలరీ షాపులో పనిచేస్తోంది. వీరు.. హైదరాబాద్ బంజారా హిల్స్ రోడ్ నంబర్ 2లోని ఇందిరానగర్‌లో ఓ అపార్ట్‌మెంట్‌లో ఉంటున్నారు. వీరిది ప్రేమ వివాహం. రెండేళ్ల క్రితమే పెళ్లి చేసుకున్నారు. ఆదివారం రాత్రి ఇంట్లో భోజనం చేసే సమయంలో... చట్నీ విషయంలో భార్యభర్తల మధ్య గొడవ జరిగినట్టు 3వ పేజీలో...

## అడ్డదిడ్డంగా జిల్లాల ఏర్పాటు

- శాస్త్రీయ లోపించిన జిల్లాల స్వరూపం
- ఇష్టం వచ్చినట్లుగా గ్రామాల కేటాయింపు
- కమిషన్ ఏర్పాటుతో పాటు పునర్వ్యవస్థీకరణ
- 33 జిల్లాలను 23కు మార్చే అవకాశం

**హైదరాబాద్,జనవరి9(సమసమాజం):** రాజకీయ అవసరాల కోసం బీఆర్ఎస్ సర్కారు అడ్డదిడ్డంగా ఏర్పాటు చేసిన 33 జిల్లాల పునర్వ్యవస్థీకరణ దిశగా సర్కారు అడుగులు వేయనుంది. ఈ విషయాన్ని సిఎం రేవంత్ రెడ్డి నేరుగా ప్రకటించారు. దీంతో జిల్లాల సంఖ్య కుదింపు జరుగనుంది. అందుకే కాంగ్రెస్ ఇన్‌ఛార్జీలను పాత పది ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికగా నియమించారు. అలాగే జిల్లాల, మండలాలు, రెవెన్యూ డివిజన్ల పునర్వ్యస్థీకరణ కోసం సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో కమిషన్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటులో జరిగిన లోపాలను సవరించిన శాస్త్రీయంగా, పాలనా యోగ్యంగా ఏర్పాటు చేయనున్నది సిఎం రేవంత్ రెడ్డి సంకల్పం. ఉమ్మడి రాష్ట్రంలో మొత్తం 23 జిల్లాలుండగా 10 జిల్లాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. ఆ తర్వాత రాజకీయ అవసరాలకు, సంబంధిత ప్రాంతంలో ఉన్న నాయకుల ప్రాధాన్యాన్ని 3వ పేజీలో...

బోయినపల్లి కేంద్రంగా

## గంజాయి రవాణా

### ముఠా గుట్టు రట్టు చేసిన పోలీసులు



**హైదరాబాద్,జనవరి9(సమసమాజం):** బోయిన్‌పల్లిలో ఓ గంజాయి ముఠాను పోలీసులు గుట్టు రట్టు చేశారు. అక్రమంగా గంజాయిని తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో జనవరి 9వ తేదీ మంగళవారం బోయిన్‌పల్లి పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా కనిపించిన రెండు కార్లను అడ్డుకుని తనిఖీలు చేశారు. దీంతో రెండు కార్లలో ప్యాకెట్ల రూపంలో తరలిస్తున్న 130 కిలోల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. బోయిన్ పల్లి కేంద్రంగా గంజాయి రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. అనంతరం రాజస్థాన్ కు చెందిన జై 3వ పేజీలో...

# బిజెపి,బిఆర్ఎస్ ఉమ్మడి వ్యూహం !

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ముగిశాక..ముగియక ముందు ప్రజలకు మాత్రం ఒకటి బాగా అర్థమయ్యింది. అదేంటంటే బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటేనని. ఇప్పుడు అవే సంకేతాలు కొనసాగిస్తున్నారు. ఈ రెండు పార్టీలు కలసి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడమో లేదా..కలసి అవగాహనతో ముందుకు వెళ్లడమో చేస్తాయని ప్రచారం సాగుతోంది. పార్లమెంట్ ఎన్నికల్లో దక్షిణాది నుంచి అత్యధిక సీట్లు సాధించాలని బిజెపి పట్టుదలగా ఉంది. తెలంగాణలో గత ఎన్నికల్లో నాలుగు సీట్లు దక్కాయి. ఇప్పుడు పరిస్థితుల్లో ఆ నాలుగు దక్కుతాయా అన్నది అనుమానంగా ఉంది. ఎందుకంటే మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన ముగ్గురు బిజెపి ఎంపిలు ఓటమి పాలయ్యారు. ఈ క్రమంలో నాలుగు దక్కడం కష్టంగానే ఉంటుందన్న ప్రచారం కూడా ఉంది. ఎపిలో ఒక్కటంటే ఒక్కసీటు లేదు. అక్కడా కనీసం ఒకటిరెండు సీట్లయినా సాధించాలన్న పట్టుదల తో ఉంది. ఈ క్రమంలో పొత్తులుంటేనే గెలుస్తారు. మరోవైపు తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ దూకుడుమీదుంది. ప్రజల్లో మంచి మార్కులు కొట్టేస్తోంది. ఒక్కో హామీని చక్కబెట్టుకుంటూనే.. గత ప్రభుత్వ అవినీతిని తవ్వి తీస్తోంది. దీనిపై విపక్ష బిఆర్ఎస్, బిజెపుల స్పందన చూస్తుంటే..ఈ రెండు పార్టీల మధ్య అవగాహనను అర్థం చేసుకోవచ్చు. అధికారం కోల్పోయిన అక్కసులో బిఆర్ఎస్ విమర్శలు చేస్తోంది. అలాగే పరోక్షంగా బిఆర్ఎస్‌ను సమర్థిస్తూ బిజెపి నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. మొత్తానికి ఈ రెండు పార్టీలు ఒక్కటేనని, వాటి మధ్య అవగాహన ఉందన్న ప్రచారం బలంగా సాగుతోంది. మరోమారు ప్రధానిగా మోడీ అధికారం దక్కించుకోవాలన్నా..బిజెపి కేంద్రంలో హ్యాట్రిక్ కొట్టాలన్నా ఎక్కువ ఎంపి సీట్లు దక్షిణాది నుంచి దక్కించుకోవాల్సి ఉంటుంది. కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. తమిళనాడులో డిఎంకె, కేరళలో ఎల్‌డిఎఫ్ అధికారంలో ఉంది. ఎపిలో వైసిపి ఉంది. వైసిపితోనూ ఇపపటి వరకు అవగాహన ఉంది. నిజానికి తెలంగాణలోనే బిజెపి బలంగా ఉంది. కానీ మొన్నటి ఎన్నికల్లో వేసిన తప్పటడుగు వల్ల ఇప్పుడు బిజెపికి అంతగా పట్టులేకుండా పోయింది. ఒకవేళ బిఆర్ఎస్‌తో అంట కాగితే నాలుగు కాదుకదా ఒక్క సీటు కూడా రాదన్న విశ్లేషణలు ఉన్నాయి. పార్లమెంట్ ఎన్నికల పోరులో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేకమైన వ్యూహాలు ఉన్నాయి. అత్యధిక సీట్లు గెలిపించుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి పట్టుదలగా ఉన్నారు. అందుకే అధికారంలో ఉన్నందున కాంగ్రెస్‌ను కట్టడి చేయడానికి బీఆర్ఎస్, బీజేపీ తీవ్ర ప్రయత్నాలు చేయాల్సి ఉంటుంది. విడివిడిగా చేస్తే కాంగ్రెస్‌దే పైచేయి అవుతుందని అనుకుంటు న్నారు. కలసికట్టుగా చేస్తే.. కాంగ్రెస్‌ను తక్కువ స్థానాలకే పరిమితం చేయవచ్చన్న ఆలోచన కూడా ఉన్నట్లు ఉంది. అయితే కలసి పోటీ చేస్తే లాభం కన్నా బిజెపికి నష్టమే ఎక్కువని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. అలా జరిగితే బిఆర్ఎస్ పాపాలను బిజెపి సమర్థించినట్లుగా అవుతుంది. అప్పుడు కాంగ్రెస్ మరింత వాడిగా ఈ రెండు పార్టీల వ్యవహారాన్ని ప్రజల్లో తూర్పారబట్టే అవకాశం ఉంటుంది. బలహీనంగా ఉన్న చోట్ల ప్రాంతీయ పార్టీలను కలుపుకోవడం బీజేపీ వ్యూహం. ఎపిలోనూ జనసేన, టిడిపిలతో కలసి పోవడం ద్వారా కొన్ని ఎంపి సీట్లు గెలుచుకోవాలన్న ప్లాన్ చేస్తున్నారు. బీజేపీ అధిష్ఠానం లోక్‌సభ ఎన్నికల్లో బహుముఖ వ్యూహాలను అమలు చేస్తున్నది. ఒకటి ఎన్నడూ గెలువని స్థానాలను దక్కించు కోవడం. రెండోది కాంగ్రెస్ పక్కాగా గెలిచే చోట తమకు అవకాశం లేకపోతే ప్రాంతీయపార్టీలను కలుపుకుని అక్కడ కాంగ్రెస్ గెలువకుండా చూడటం. తెలంగాణలో కాంగ్రెస్ గెలిచే అవకాశం ఉన్న చోట బిఆర్ఎస్‌ను సమర్థించడం కోసం ప్రయత్నాలు చేస్తుందన్న ప్రచారం కూడా ఉంది. నిజానికి అధికారం కోల్పోయిన బీఆర్ఎస్‌కు ఈ ఎన్నికలు జీవన్మరణ సమస్య. పార్లమెంటులో గణనీయంగా సీట్లు గెలిస్తేనే బిఆర్ఎస్

మనుగడ సాధ్యం. ఓటమి తర్వాత పార్టీ క్యాడర్ నిరాశ నిస్పృహలో ఉన్నది. పార్టీని నిలబెట్టుకోవడం పెద్ద సమస్య అన్నది బీఆర్ఎస్ ముఖ్య నేతల్లో ఉన్న ఆందోళన. ఎందుకంటే నేతలు మెల్లగా జారుకుంటున్నారు. నల్లగొండ మున్సిపాలిటీ జారిపోయింది. అవినీతి కేసులు తరుముకుని వస్తున్నాయి. అందుకే కేటీఆర్ స్వయంగా బీజేపీతో పొత్తుల కోసం సంప్రదింపులు ప్రారంభించారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇకపోతే అధికారం కోల్పోవడాన్ని కెటిఆర్ జీర్ణించుకోలేక పోతున్నారు. కాంగ్రెస్ బొటా బొటి మెజార్టీతో ఉందని ..దాన్‌ఇన ఎలాగైనా దెబ్బతీయవచ్చన్న దురాలోచనలో ఉన్నట్లు వారి ప్రసంగాల ను, విమర్శలను బట్టి అర్థం అవుతోంది. బీఆర్ఎస్ ఇప్పుడు ఏకపక్షంగా లోక్‌సభ సీట్లను గెల్చుకునే అవకాశం లేదు. మొన్నటి ఫలితాల ప్రకారం చూసినా రెండు,మూడు సీట్లు గెల్చుకోవడం కూడా కష్టమే. లోక్‌సభ ఎన్నికల నాటికి పరిస్థితి మరింత దిగజారి.. కాంగ్రెస్, బిజెపి పార్టీల మధ్యే పోరుగా మారినా ఆశ్చర్యపోవాల్సిన పని లేదు. అందుకే ఏదో బిజెపితో కలవాలనేది బీఆర్ఎస్ ఆలోచనగా ఉన్నట్లుగా ప్రచారం సాగుతోంది. రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలకు ముందు జరుగుతున్న రాజకీయ పరిణామాలు, బీజేపీ, బీఆర్ఎస్ వ్యూహాలు జాగ్రత్తగా గమనిస్తే రెండుపార్టీల టార్గెట్ కాంగ్రెస్ పార్టీనే అన్నది స్పష్టమవుతున్నది. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు ఉండరు, శాశ్వత మిత్రులు ఉండరు అన్నది నానుడి. లోక్‌సభ ఎన్నికల్లో ఈ రెండుపార్టీలకు ఉమ్మడి శత్రువు కాంగ్రెస్ పార్టీనే. అందుకే ఇక్కడ కాంగ్రెస్ పార్టీ గెలుపును అడ్డుకోవడానికి ఈ రెండు పార్టీలు ప్రయత్నిస్తా యనడంలో సందేహం లేదు. అయితే నేరుగా పొత్తులు పెట్టుకుంటే.. రెండు పార్టీలు నష్టపోతాయి. పరోక్షం గా సహకరించుకుంటే.. ఫలితాలు అనుకున్నట్లుగా వస్తాయన్న నమ్మకం కూడా లేదు. కనుక కాంగ్రెస్‌ను దెబ్బ కొట్టేందుకు అవసరమైన వ్యూహంలో ఈ రెండు పార్టీలు ఉన్నాయి. ఇందులో భాగంగానే ఎపిలో కూడా బిజెపి పొత్తులకు తహతహలాడుతోంది. అక్కడ జనసేన, టిడిపి కూటమిలతో కలిసి పోవడం ద్వారా ఎంపి సీట్లు గెలుచుకోవాలని ఆశిస్తోంది.

# ఆత్మవిమ్మర్శల జోలికి వెళ్లని బిఆర్ఎస్

ఓడిన నేతలపైనే నెపం నెట్టే యత్నాలు ● బిఆర్ఎస్‌లో అప్పుడే అసహనం ● మార్పు కోసం ఇప్పటి నుంచే యత్నాలు ● బిజెపితో కలస్తే కాంగ్రెస్‌ను పడగొట్టవచ్చన్న దురాలోచన?



**హైదరాబాద్, జనవరి 9 (సమ సమాజం):** లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్ర రాజకీయాల్లోనూ మార్పు వస్తుందని బీఆర్ఎస్ నేతల ఆలోచనగా ఉంది. బొటాబొటి మెజార్టీతో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని కూల్చేయడం సులవుని నమ్ముతున్నారు. అయితే అలాంటి ఉద్దేశం తమకు లేదంటూనే ..అధికార పార్టీ మెజారిటీకి అవసరమైన నాలుగు సీట్లే అదనంగా ఉన్నాయని ఆ పార్టీ నేతలు పదేపదే చెబుతున్నారు. ముఖ్యంగా కెటిఆర్ తన పార్టీ సమీక్షల్లో ఇదే ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు కాలేదు. ప్రస్తుత ప్రభుత్వానికి వంద రోజుల సమయం ఇస్తామని, వారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే అప్పుడు ప్రజల పక్షాన పోరాడుతామని అంటున్నారు. నిజానికి కెటిఆర్ అధికారం కోల్పోవడాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. గతంలో కాంగ్రెస్, టిడిపి, సిపిఐ ఎమ్మెల్యేలను గంపగుత్తగా తీసుకుని బలపడ్డామని భావించారు. అలాగే కాంగ్రెస్‌ను పడగొట్టేందుకు బిజెపి సహకారంతో ముందుకు వెళ్లాలన్న వ్యూహంలో ఉన్నట్లు తాజా పరిణామాలు, వ్యాఖ్యలు గుర్తు చేస్తున్నాయి. ఇదే సమయంలో రెండుపార్టీలు కలిసి మెజార్టీ సీట్లు సాధిస్తే రాజకీయం మారుతుందనే అంచనాలు వేస్తున్నారు. బీజేపీ గత రాజకీయ వ్యూహాల్ని ఓ సారి గుర్తు చేసుకుంటే సరిపోతుంది. మహారాష్ట్రలో, కర్ణాటకలోనే కాదు.. గతంలో అనేక ప్రభుత్వాలను బీజేపీ సులువుగా పడగొట్టేసింది. అందుకోసం.. బీజేపీ సరైన సమయం కోసం చూసింది. ఆ సరైన సమయం ఏమిటంటే.. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంపై అసంతృప్తిగా ఉన్న ఎమ్మెల్యేలను లాక్కోవడం మాత్రమే. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పది సీట్లు గెలవకపోతే కాంగ్రెస్ పై ప్రజల్లో భరోసా లేదన్న ప్రచారం చేయొచ్చన్నది కూడా వ్యూహంలో భాగంగా ఉంది. అలాంటప్పుడే ఆపరేషన్ కమల్ ప్రారంభం అవుతుంది. బీఆర్ఎస్ ఇందుకు సహకరిస్తుంది. ఎందుకంటే ఈ రెండు పార్టీలకు కలసి 47 సీట్లు ఉన్నాయి. కేవలం 13 సీట్లు మాత్రమే తక్కువగా ఉన్నాయి. అందులో ఓ ఏడు సీట్లు మజ్లిస్ ఇవ్వొచ్చు. ఖచ్చితంగా ఇదే జరగాలని, జరిగేలా చూడాని బీఆర్ఎస్ కోరుకుంటోంది. ఒకవేళ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కనీస సీట్లు సాధించలేకపోతే...బీఆర్ఎస్ నైతికంగా అప్పటికే బలహీనపడుతుంది. ఆ పార్టీ నేతల వలసల్ని ఆపడం తేలిక కాగలదు. బీజేపీ మిగతా పని పూర్తి చేసి.. కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయంగా మారుతుంది. ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్, బీజేపీ అన్నట్లుగా వాతావరణం మార్చుకుంటుంది. ఈ రెండు పార్టీల ముఖాముఖి పోరులో.. బీజేపీ లాభపడాలని చూస్తుంది. అయితే రాజకీయాల్లో ఏదైనా జరగవచ్చు. ఎదురు తిరగనూ వచ్చు. బిఆ÷–ఎస్‌ను నమ్మితే మాత్రం బిజెపికి వచ్చే లాభం ఉండకపోవచ్చు.ఇదిలావుంటే బీఆర్ఎస్ అధికారం కోల్పోయి నెలరోజులు గడుస్తున్నా.. ఓటమికి కారణాలపై పార్టీ పోస్టుమార్టం చేసుకోవడం లేదు. ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ లో గెలిచినా.. కామారెడ్డిలో ఓటమి పాలయ్యారు. ఇందుకు కారణాలేంటి..? అధినేతే ఎందుకు ఓడినట్టు అనే విశ్లేషణను కామారెడ్డి వెళ్లి నిర్వహించలేదు. ఆ సెగ్మెంట్ నేతలతో హైదరాబాద్‌లో కూడా చర్చించలేదు. మంత్రులు, కీలక నేతలు ఓటమి పాలయ్యారు. ఆ ఓటమి వెనుక కారణమేంటన్నదీ విశ్లేషించుకోలేదు. అవన్నీ పక్కన పెట్టి.. లోక్‌సభ ఎన్నికలకు రెడీ అవుతుండటం చర్చనీయాంశమైంది. ఆ సమావేశాల్లో కూడా ఓటమికి కారణాలను మాజీ ఎమ్మెల్యేలపైకి నెట్టేస్తుండటం విమర్శలకు తావిస్తోంది. బీఆర్ఎస్ అధికారం కోల్పోవడానికి కారణం మేమెలా అవుతామని ఓటమి చెందిన నేతలు విమర్శలు చేస్తున్నారు. గెలిస్తే తమ ఖాతాలో వేసుకోవడం, ఓడితే మాపై నెట్టడం ఎంతవరకు సమంజసమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవితలకు బాధ్యత లేదా అన్న నిరసన స్వరాలు వినిపిస్తున్నాయి. ఇప్పుడిదే గులాబీ దళంలో హాట్ టాపిక్ గా మారింది. ధరణి, దళితబంధు, నియంతృత్వ విధానాలు పార్టీ ఓటమికి కారణం కాదా..? అని మాట్లాడుతున్నారు. ఎమ్మెల్సీ కవిత అవినీతి వ్యవహారంపైనా చర్చించుకుంటున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు.. ప్రజల్లో అప్రతిష్ట తెచ్చిపెట్టిన తీరు కూడా ఈ సందర్భంగా చర్చనీయాంశమవుతోంది. కేటీఆర్ అధికారంలో ఉన్నప్పుడు వ్యవహరించిన తీరును కూడా చర్చిస్తున్నారు. ఇంటెలిజెన్స్ రిపోర్టులను పక్కన పెట్టి మహాద్భుతం జరుగుతుందని, ఫలితాల మరుసటి రోజు వరకు చేసిన ట్వీట్లు కూడా ఈ సందర్భంగా చర్చకు వస్తున్నాయి. ఎందుకు వ్యతిరేకత ఏర్పడిందో అర్థం చేసుకోకుండా తప్పును తమపైకి నెట్టేయడం ఎందుకని ఫైర్ అవుతున్నారు. ప్రచార సభల్లో కేసీఆర్ కూడా తనను చూసే ఓటేయాలని పిలుపునిచ్చారు.పైగా కేసీఆరే స్వయంగా రంగంలోకి దిగిన కామారెడ్డిలోనూ ట్రయాంగిల్ ÷ట్ లో ఆయనకే ఓటమి తప్పలేదు. ఇది కేసీఆర్ పాలనకు వచ్చిన ఫలితమని విశ్లేషణలు వచ్చినా, తమపై రిమార్క్ రావడాన్ని అగ్రనేతలు ఇష్టపడడం లేదు. ఓడిన ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులపైనే నెపం నెట్టేస్తున్నారని నేతలు ఆవేదనతో ఉన్నారు.

# మరణించిన కానిస్టేబుల్ భార్యకు ఉద్యోగం

ప్రజావాణి ద్వారా స్పందించిన సిఎం రేవంత్ ■ నిబంధనలు సడలిస్తూ పోలీస్ శాఖ ఉత్తర్వులు



హైదరాబాద్,జనవరి9(సమసమాజం): తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తోన్న ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఓ మహిళకు ఉద్యోగం లభించింది. విధులు నిర్వర్తిస్తూ రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కానిస్టేబుల్ భార్యకు సీఎం రేవంత్ రెడ్డి ఉద్యోగం ఇచ్చారు. ప్రజావాణిలో భాగంగా బాధితురాలు సీఎం రేవంత్ రెడ్డిని కలుసుకుని తన దీనస్థితిని తెలిపారు. మానవతా దృక్పథంతో స్పందించిన ఆయన చనిపోయిన కానిస్టేబుల్ భార్యకు ఉపాధి కల్పించారు. సొంగా శేఖర్ రాచకొండ పోలీసు కమిషనరేట్ అంబర్ పేట పోలీసు హెడ్ హెడ్ క్వార్టర్స్ లో కానిస్టేబుల్ గా పనిచేశారు. విధులు నిర్వర్తిస్తుండగా 2021 సెప్టెంబర్ 30న జరిగిన రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ సొంగా శేఖర్ చనిపోయారు. ఈ విషయాన్ని ప్రభుత్వానికి తెలిపి తనకు సహాయం చేయాలని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరగా ఫలితం లేకపోయింది. సొంగా శేఖర్ భార్య సత్యలత ఆంధ్ర ప్రదేశ్‌కి చెందిన మహిళ కావడంతో.. స్థానికత కారణంగా ఆమెకు గత రెండేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వడానికి నిరాకరించింది. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తోంది. ప్రజావాణి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ఆ కానిస్టేబుల్ భార్య సత్యవతి తమ కుటుంబ దీనస్థితిని తెలిపి, సాయం చేయాలని కోరింది. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించారు. మానవతా దృక్పథంతో నిబంధనలు సడలించి ఉద్యోగం ఇవ్వాలని రాష్ట్ర డీజీపీ, రాచకొండ సీపీలకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం డిజిపి రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇవ్వాలని రాచకొండ సీపీకి ఉత్తర్వులు జారీ చేశారు. రాచకొండ పోలీసు కమిషనర్ కార్యాలయములో జూనియర్ అసిస్టెంట్ గా నియమిస్తూ సీపీ అపాయింట్‌మెంట్ ఆర్డర్ ఇచ్చారు. నిబంధనలు సడలించి ప్రభుత్వం ఇచ్చిందని.. నీతి, నిజాయితీతో పనిచేయాలని రాచకొండ సీపీ ఆమెకు సూచించారు. భవిష్యత్తులో కూడా సత్యవతి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సత్యవతికి జాబ్ ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవడంపై కానిస్టేబుల్ శేఖర్ కుటుంబ సభ్యులు స్పందిస్తూ.. సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీ, రాచకొండ సీపీకి మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు భద్రా రెడ్డి, దివంగత కానిస్టేబుల్ శేఖర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దొంగ ఉద్యోగాలు చేసే వారు తప్పుకోవాలి

మంత్రి పొన్నం ప్రభాకర్ సూచన

హైదరాబాద్,జనవరి9(సమసమాజం): బీఆర్ఎస్ అండతో ప్రభుత్వ శాఖల్లో దొడ్డి దారిన ఉద్యోగాలు పొందిన వారంతా వెంటనే రాజీనామా చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. బీంఆర్ఎస్ హయాంలో విద్యుత్ శాఖలో చాలామంది ఉద్యోగులు దొడ్డి దారిన చొరబడ్డారని ఆరోపించారు. ఈ అంశాన్ని సీఎం దృష్టి కి తీసుకెళ్లి.. విచారణ చేయాలని కోరుతానన్నారు. తెలంగాణలో నిజమైన నిరుద్యోగులకు ఉద్యోగాలు దక్కాలన్నారు. బోయినపల్లి వినోద్ రావు చెల్లి పరీక్ష రాయకుండానే అక్రమంగా ఉద్యోగం పొంది, నెలనెలా జీతం తీసుకున్నారని ఆరోపించారు. దమ్ముంటే ఈ విషయంపై విచారణకు ఆదేశించాలని వినోద్‌కు సవాల్ విసిరారు. ముందుగా పోలీస్ కేసు పెడితే అందరి బాగోతం బయట పెడతాయని హెచ్చరించారు. ఎంపీ సంతోష్ చెల్లి కూడా భూ నిర్వాసితుల కోటాలో ప్రభుత్వ భూమి తీసుకున్నారని ఆరోపించారు. అలాంటి వారు కూడా భూమి తిరిగి ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో నిజమైన నిరుద్యోగులకు ఉద్యోగాలు దక్కాలని.. అన్ని శాఖల్లో విచారణ చేయాలన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి..

చిట్కుల్ లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్



**చిట్కుల్, జనవరి 9 (సమ సమాజం):** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామంలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నీలం మధు ముదిరాజ్ అన్నారు. చిట్కుల్ గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ నిధులతో పలు కాలనీలలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రణాళిక బద్ధంగా పనిచేస్తూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేశామన్నారు. ముఖ్యంగా ప్రజలకు కావలసిన రోడ్లు, డ్రైనేజీల మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యతమిస్తూ గ్రామంలో కార్యక్రమాలు నిర్వహించమన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకురావడమే ధ్యేయంగా ప్రత్యేక ప్రణాళికలను అమలు చేశామన్నారు. గ్రామస్థుల పూర్తి సహాయ సహకరలతో దశల వారిగా గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల్ని నిర్వహిస్తూ జాతీయస్థాయిలో ఆదర్శ గ్రామంగా నిలబెట్టామన్నారు. గ్రామస్తులు అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యమైందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, నాయకులు, కాలనీ వాసులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# నెలాఖరులోగా మేడారం పనులు పూర్తి

అధికారులకు మంత్రుల ఆదేశం

హైదరాబాద్,జనవరి9(సమసమాజం):మేడారం జాతరపనులన్నీ జనవరి 31 లోగా పూర్తి చేయాలని మంత్రులు అధికారులను ఆదేశించారు. మేడారం సమ్మక్క–సారలమ్మ మహాజాతర ఏర్పాట్లపై మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో మంత్రులు ఉన్నతస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండ సురేఖ సీఎస్ శాంతికుమారి, అధికారులు పాల్గొన్నారు. ఈసారి జాతర ఏర్పాట్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.75కోట్లు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు మంజూరు చేసిందని తెలిపారు. అన్ని అభివృద్ధి పనులు జనవరి 31లోగా పూర్తి చేయాలని మంత్రులు ఆదేశించారు. జాతరకు వచ్చే భక్తులు ప్రశాంతంగా అమ్మవార్ల దర్శనం చేసుకొని వెళ్లేలా ఏర్పాటు చేయాలని, ఉచిత బస్ సౌకర్యంతో బస్ ప్రయాణంలో జాతరకు వచ్చే మహిళా భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఈ మేరకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఓ కంపెనీకి లబ్ది కోసమే ఈ–ఫార్ముల

డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క ఆరోపణ



హైదరాబాద్,జనవరి9(సమసమాజం):ఓ కంపెనీకి లబ్ది చేకూర్చడం కోసమే ఈ–ఫార్ముల రేసు పెట్టారని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బీఆర్ఎస్.. రాష్టాన్ని పచ్చిగా అమ్మకానికి పెట్టిందని ÷ర్ అయ్యారు. ఈ ఫార్ములా రేసుతో రాష్ట్రానికి వచ్చే లాభం ఏమిటని ఆయన ఆయన ప్రశ్నించారు. జనవరి 9వ తేదీ మంగళవారం సచివాలయంలో భట్టి విక్రమార్క మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ' ఓ కంపెనీకి లబ్ది చేయడం కోసమే ఫార్ములా రేసు పెట్టారు. బిజినెస్ రూల్స్ కి విరుద్ధంగా వ్యవహరించారు. ఈ రేసుకు రూ.110 కోట్లు కట్టారు. ఫార్ముల ఈ–రేసు రద్దుపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు.. మాజీ మంత్రుల వ్యాఖ్యలు అభ్యంతరకరం. ప్రభుత్వంపై ప్రజలకు ఎన్నో ఆశలు ఉన్నాయి. ప్రతిపైసా ప్రజల అవసరాల కోసమే ఖర్చు చేస్తాం. గత ప్రభుత్వ తప్పిదాలను ఖచ్చితంగా సరిచేస్తాం. సెక్రటేరియట్ బిజినెస్ రూల్స్ ఎవరు ఏం చేసినా కూడా చట్ట పరంగా చర్యలు తీసుకుంటాం. తప్పుడు ప్రచారం చేస్తే కఠన చర్యలు తీసుకుంటాం' అని హెచ్చరించారు.

# తాపీ మేస్త్రీల కుటుంబానికి అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



**సంగారెడ్డి, జనవరి 9 (సమ సమాజం):** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత తాపీ మేస్త్రీల కోసం ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించడంతో, ఈ ఇన్సూరెన్స్ సభ్యత్వం తీసుకున్న భవన కార్మికులకు ప్రమాదవశాత్తు మరణిస్తే ఒక లక్ష 30 వేల రూ.. సదుపాయం ప్రభుత్వం కల్పిస్తుంది అందులో భాగంగా గుమ్మడిదల మండలంలో శ్రీ మణికంఠ తాపీ మేస్త్రి యూనియన్ బొంతపల్లి యూనియన్ లోని సభ్యుడు సింగ్ సునీల్ అనే వ్యక్తి ప్రమాదవశాత్తు కొద్ది రోజుల క్రితం మరణించడంతో అతనికి తెలంగాణ ప్రభుత్వం కల్పించబడిన ఇన్సూరెన్స్ ద్వారా లక్ష 30 వేల రూ. శ్రీ మణికంఠ తాపీ మేస్త్రి యూనియన్ బొంతపల్లి సభ్యులు జిల్లా కేంద్రం సంగారెడ్డి ద్వారా లబ్ధిదారుని భార్య మధు మాల కు అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు బి. నారాయణ ఉపాధ్యక్షులు కె. శ్రీనివాస్ కోశాధికారి వీ. శ్రీనివాస్ దాసు కోటయ్య లక్ష్మణరావు దావీదు, సింగ్ సునీల్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల హక్కుల సాధనకు మరో ఉద్యమానికి సిద్ధం కావాలి

## మాదిగ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు : గాదే రమేష్



**సిద్ధిపేట, జనవరి 9 (సమ సమాజం):** జర్నలిస్టుల హక్కుల సాధన కోసం తెలంగాణ ప్రాంతంలోని జర్నలిస్టులంతా మరో ఉద్యమానికి సిద్ధం కావాల్సిందిగా గాదే రమేష్ మాదిగ జర్నలిస్టుల ఫోరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సోమవారం సిద్దిపేట పట్టణ కేంద్రంలో జర్నలిస్టులకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా మాదిగ జర్నలిస్టుల ఫోరం జిల్లా కమిటీని నియమించారు. సిద్దిపేట జిల్లా కమిటీ అధ్యక్షులుగా గుర్జకుంట రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా కనకయ్య, సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ గార్డెన్ లో ఎం జె ఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా కొర్డినేటర్ డి అశోక్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఎం జె ఎఫ్ నూతన జిల్లా కార్యవర్గ%శీ% వీరి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మంగళవారం ఇట్టి సమావేశానికి ఎం జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గాదే రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలోని వివిధ మండలాల నుంచి ఎం జె ఎఫ్ సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా నూతన అధ్యక్షులుగా గురజకుంట రామస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా కనకయ్య ఉపాధ్యక్షులుగా రాజు, శివ దాసు, కోశాధికారిగా మస్కూరి స్వామి, సహాయ కార్యదర్శులు మస్కూరి జహంగీర్ రాజు, ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ... ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ సారథ్యంలో ఎంజెఎఫ్ పనిచేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎం జె ఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గుర్జకుంట రామస్వామి మాట్లాడుతూ... మాదిగ జర్నలిస్ట్ పోరం జిల్లా అధ్యక్షులుగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్, రాష్ట్ర కార్యదర్శి జీడిమెట్ల రవీందర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి మరాటి కృష్ణమూర్తి, ఉమ్మడి మెదక్ జిల్లా కో ఆర్డనేటర్ డి అశోక్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు శ్యామ్ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు దశరథ్ కి నాతోటి మిత్రులు సిద్దిపేట జిల్లా నాయకులు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ జర్నలిస్టు సమస్యలపై నిరంతరం అహర్నిశలు కష్టపడతాన్నారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి సమస్యలపై పోరాడుతాన్ని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ జర్నలిస్ట్ లు పాల్గొనడం జరిగింది

---

# భర్తతో చట్నీ గొడవ

(మొదటి పేజీ తరువాయి) తెలుస్తోంది. చట్నీ ఎక్కువ వేశావంటూ భార్య చందనతో రమణ గొడవపడినట్టు సమాచారం. ఈ విషయంలో మాటమాట పెరిగి దంపతుల మధ్య వాగ్వాదం జరిగింది. ఈ విషయంలో చందన తీవ్ర మన స్తాపం చెందింది. ఎప్పటిలాగే... సోమవారం ఉదయం భర్త రమణ డ్యూటీ నిమిత్తం ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. చందన ఇంట్లో ఒక్కటే ఉంది. భర్తతో గొడవ జరిగినప్పటి నుంచి తీవ్ర ఆవేదనలో ఉన్న ఆమె... ప్రాణాలు తీసుకోవాలని నిర్ణయించుకుందో ఏమో. ఇంటి నుంచి భర్తకు ఫోన్ చేసింది. తాను ఆత్మహత్య చేసుకోబోతున్నట్టు చెప్పి... ఫోన్ పెట్టేసింది. రమణ వెంటనే ఇంటి ఓనర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చి... డ్యూటీ నుంచి ఇంటికి బయలుదేరాడు. ఇంటి యజమాని వెంటనే పైకి వెళ్లి తలుపు తట్టగా ఎంతకూ తెరవలేదు. దీంతో కిటికీలోంచి చూడగా చందన ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. చుట్టుపక్కలవారి సాయంతో తలుపులు పగలగొట్టి లోపలికి వెళ్లారు. అప్పటికే చందన చనిపోయి కనిపించింది. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో.. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. చందన తండ్రి కోటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చందన ఆత్మహత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. అయితే... చందన ఆత్మహత్యకు చట్నీ విషయంలో జరిగిన గొడవే కారణమన్నది నమ్మశక్యంగా లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఏదిఏమైనా... చిన్నవిషయాలు.. క్షణికావేశంతో చాలా మంది ప్రాణాలు తీసుకుంటున్నారు. నిండు జీవితాన్ని అర్ధాంతరంగా ముగించేసుకుంటున్నారు. ఇది సరికాదు. చచ్చేంత ధైర్యం ఉన్నప్పుడు... కష్టాన్ని ఎదుర్కోగల ధైర్యం కూడా ఉండాలి. సమస్యలు దాటుకుంటూ... జీవితంలో ముందుకు సాగాలి. అంతేగానీ... ఇలా.. చిన్నచిన్న విషయాలకు ప్రాణాలు తీసుకోవడం సరికాదంటున్నారు మానసిక వైద్య నిపుణులు. చందన తండ్రి కోటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చంద్రబాబు ఆత్మహత్యపై ఇప్పటికే ఆమె భర్త రమణ స్టేట్‌మెంట్ తీసుకున్నారు. అన్ని కోణాల్లో ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

---

# అడ్డదిడ్డంగా జిల్లాల ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి) తగ్గించేందుకు బీఆర్ఎస్ సర్కారు 33 జిల్లాలను ఏర్పాటు చేసిందనే విమర్శలున్నాయి. పది జిల్లాల తెలంగాణ సీఎం కేసీఆర్ లక్కీ నంబర్ 6 వచ్చేలా 33 జిల్లాలుగా మార్చరనే విమర్శల నేపథ్యంలో శాస్త్రీయంగా పాలనా సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని చేసే రీ ఆర్గనైజేషన్ లో ఎన్ని జిల్లాలవుతాయనేది చర్చనీయాంగా మారింది. ఏపీలో మాదిరిగా పార్లమెంటు నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా మార్చుతారా..? మరేదైనా శాస్త్రీయ పద్ధతిని ప్రామాణికంగా తీసుకొని జిల్లాలను పునర్వ్యవస్థీకరిస్తారా..? అన్నది హాట్ టాపిక్ గా మారింది.గతంలో 37 రెవెన్యూ డివిజన్లుండగా వాటిని 74కు మార్చింది. 464 మండలాలను 607కు పెంచింది. మండలాల ఏర్పాటులో ఎలాంటి శాస్త్రీయ పద్ధతిని అవలంబించలేదనే విమర్శలున్నాయి. నాలుగైదు గ్రామాలతో కూడిన మండలాలు సైతం ఉండటం అప్పట్లో అనేక విమర్శలకు తావిచ్చింది. ఒకటిన్నర, రెండు నియోజకవర్గాలతో జిల్లాల ఏర్పాటుపైనా విమర్శలు వచ్చాయి. ఈ క్రమంలో అప్పట్లో ఉన్న ఇన్ చార్జి మంత్రుల వ్యవస్థను కూడా బీఆర్ఎస్ సర్కారు నిర్వీర్యం చేసింది. ఇద్దరు ఎమ్మెల్యేలకు ఒక జిల్లా అన్నట్టుగా తయారైంది. జిల్లా పరిషత్ మీటింగ్ జరిగినా, జిల్లా సమీక్షా సమావేశాలు జరిగినా వాటికి ప్రాధాన్యం లేకుండా పోయింది. అప్పటి సీఎం కేసీఆర్ ఏదైనా మీటింగ్ కు వెళితే.. జిల్లా ఏర్పాటు చేయాలన్న డిమాండ్ రాగానే వారం రోజుల్లో జిల్లాను ఏర్పాటు చేస్తూ జీవో విడుదలయ్యేది. మండలాల ఏర్పాటు విషయమైతే ఎలాంటి అధ్యయనం లేకుండా జరిగిపోయిందనే విమర్శలు వచ్చాయి. పరిపాలనను చేరువ చేస్తున్నామని చెప్పుకొంటూ నాలుగైదు గ్రామాలను కలిపి మండలంగా ఏర్పాటు చేయడం, వాటికి సరిపడా ఆఫీసులు ఏర్పాటు చేయకపోవడం, అధికారులను నియమించకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పాలయ్యారు. వీటన్నింటిపై దృష్టి సారించిన కాంగ్రెస్ సర్కారు శాస్త్రీయంగా, పాలనకు అనుకూలంగా జిల్లాలను పునరుద్ధరించేందుకు సిద్ధవుతోందని తెలుస్తోంది. హైదరాబాద్ మహానగర పాలక సంస్థ 625 చదరపు కిలోమీటర్లు విస్తరించి ఉంది. గ్రేటర్ పరిధిలో 24 నియోజకవర్గాలున్నాయి. ముఖ్యంగా సికింద్రాబాద్ పేరుతో జిల్లానే లేకుండా పోయిందనే విమర్శలు ఉన్నాయి. గ్రేటర్ లో అంతర్భాగమైన ఉప్పల్, మల్కాజ్ గిరి, కూకట్ పల్లి, కుత్బుల్లాపూర్ తదితర సెగ్మెంట్లు మేడ్చల్ జిల్లాలో మెర్జ్ చేశారు. పటాన్ చెరు సెగ్మెంట్ గ్రేటర్‌లో ఉన్నా సంగారెడ్డి జిల్లాలోనే కొనసాగుతోంది. రాజేంద్రనగర్, ఎల్బీనగర్ సెగ్మెంట్లు గ్రేటర్ పరిధిలో కొనసాగుతున్నా అవి రంగారెడ్డి జిల్లా కిందకు వస్తున్నాయి. కేవలం జీహెచ్ఎంసీ పరిధినే నాలుగు జిల్లాలుగా విభజించే అవకాశం ఉన్నా.. సర్కారు ఆ దిశగా అడుగులు వేయలేదనే విమర్శలున్నాయి. వాటన్నింటినీ సవరించి జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

---

# బోయినపల్లి కేంద్రంగా గంజాయి రవాణా

(మొదటి పేజీ తరువాయి) సింగ్ భాటి,రూప చంద్, ప్రేమ్ కుమార్ అనే ముగ్గురు నిందితులను బోయిన్ పల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మార్కెట్ లో పట్టుబడిన గంజాయి విలువ రూ. 32 లక్షల ఉంటుందని పోలీసులు తెలిపారు. పరారైన ధర్మేందర్, మంగిలాల్ అనే మరో ఇద్దరు నిందుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. నిందితులంతా జీడిమెట్ల షాపూర్ నగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్నట్లు గుర్తించిన పోలీసులు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కాంగ్రెస్ పాలనలో వేధింపులు మొదలైనయ్

(మొదటి పేజీ తరువాయి) తెలుసుకుని, సమీక్షించుకుని ముందుకు సాగుదామని పార్టీ శ్రేణులకు చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై నెల దాటింది. వచ్చిన తెల్లారినించే హామీలు అమలు చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్.. ఇప్పుడు కాలయాపన చేస్తున్నది. ఎన్నికల ముందు కంటే భిన్నంగా కాంగ్రెస్ వ్యవహరించడంపట్ల ప్రజల్లో అసహనం మొదలైందని వ్యాఖ్యానించారు. ప్రజల విశ్వాసాన్ని స్వల్పకాలంలో కోల్పోయే లక్షణం కాంగ్రెస్ పార్టీ సొంతం. గత చరిత్రను పరిశీలిస్తే ఆ విషయం అర్థమవుతుంది. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలుపుకునే నిజాయితీ, చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి వుండవని అన్నారు. గత నెల రోజుల పరిణామాలను పరిశీలిస్తే మరోసారి రుజువైందని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం కాంగ్రెస్ పార్టీపై ఒత్తిడి తెస్తూ బీఆర్ఎస్ పోరాడుతుందని, ఆ దశగా అందరం కార్యోన్ముఖులం కావాల్సిన అవసరం ఉన్నదని పిలుపునిచ్చారు.

# కాళేశ్వరం అవినీతిపై విజిలెన్స్ విచారణ

(మొదటి పేజీ తరువాయి) అధికారులను విజిలెన్స్ విచారణలో గుర్తించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో తనిఖీలు చేపట్టారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు ఘటనను రేవంత్ రెడ్డి సర్కార్ సీరియస్‌గా తీసుకుంది. ఈ వైఫల్యం వెనుక కేసీఆర్ సర్కార్‌లో బాధ్యత ఎవరు అనేదానిపై ఫోకస్ పెట్టింది. ఇటీవలే మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించిన మంత్రుల బృందం అక్కడే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సైతం ఇచ్చింది. ఈ క్రమంలో విజిలెన్స్ విచారణకు ఆదేశించడం ఆసక్తికర పరిణామంగా మారింది. కాళేశ్వరం అవినీతిపై న్యాయవిచారణ చేయిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. తర్వాత ఉత్తమ్ కుమార్ రెడ్డి పలుమార్లు అదే ప్రకటన చేశారు. మంత్రుల బృందం ఇటీవల మేడిగడ్డను సందర్శించింది. మేడిగడ్డ ప్రాజెక్ట్ నిర్మాణానికి రూ.4600 కోట్లు ఖర్చు చేసినట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఒక పిల్లర్ 1.2 మీటర్లు కుంగిందని.. మరో మూడు పిల్లర్లపై ఆ ప్రభావం పడిందని పరిశీలన చేసిన తర్వాత వెల్లడించారు. మేడిగడ్డ ప్రాజెక్టు కుంగడంపై విచారణలో తప్పు చేసినట్లుగా తేలిన వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.గత ప్రభుత్వంలో ఇరిగేషన్ శాఖలో గోప్యత, రహస్య జీవోలు, అవినీతి జరిగిందనే ఆరోపణలు వచ్చాయి. వీటిపై విచారణ చేసి.. బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. ఇరిగేషన్ శాఖలో పారదర్శకత ఉండాలని ఆయన చెబుతున్నారు కాళేశ్వరంపై విచారణ కోట్లాది ప్రజలు విశ్వాసంతో ముడిపడి ఉన్న అంశమన్నారు.అంతా పారదర్శకంగా జరుగుతుందని చెబుతున్నారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ కుంగుబాటుకు కారణాలు, బాధ్యులను గుర్తించే పనిలో పడ్డారు అధికారులు. మంగళవారం కాళేశ్వరం ప్రాజెక్టు కార్యాలయాల్లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు చేపట్టారు. మహాదేవపూర్ ఇరిగేషన్ డివిజన్ కార్యాలయంలో రికార్డులను విలువైన పత్రాలను అధికారుల బృందం పరిశీలిస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ, కన్నేపల్లి పంప్ హౌస్‌లకు సంబంధించిన కార్యాలయాల్లో అధికారుల బృందాలు తనిఖీలు చేపట్టారు. పది ప్రత్యేక బృందాలతో దాడులు కొనసాగు తున్నాయి. విజిలెన్స్ అధికారుల తనిఖీలపై మంత్రి ఉత్తమ్‌కుమార్ మాట్లాడుతూ.. మేడిగడ్డపై విజిలెన్స్ విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. మేడిగడ్డ కారణాలేంటో తేల్చాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించామని.. మొత్తం 12 చోట్ల తనిఖీలు జరుగుతున్నాయని ఉత్తమ్ తెలిపారు. తెలంగాణ సర్కార్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ లక్ష్మీబ్యారేజీ వంతెన కుంగిన వార్త రాష్ట్రంలో పెను దుమారాన్ని రేపింది. బ్యారేజీలోని బీ బ్లాక్ పరిధిలో గల 18,19, 20, 21 పిల్లర్ల వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. మేడిగడ్డ ప్రాజెక్ట్ కుంగడంపై అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంపై కాంగ్రెస్ సహా ప్రతిపక్ష పార్టీలు దుమ్మెత్తిపోశాయి. కాళేశ్వరం ప్రాజెక్ట్ కోసం కోట్లు ఖర్చుపెట్టామని చెప్పి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మించారని ఆరోపించారు. అప్పట్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సైతం ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డితో కలిసి కుంగిన మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించారు. అప్పటి బీఆర్ఎస్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మేడిగడ్డకు సంబంధించి పూర్తి వివరాలను నీటిపారుదల శాఖ అధికారులు అందజేశారు. ఇటీవలే మంత్రులు కూడా మేడిగడ్డ బ్యారేజీని సందర్శించారు. కాళేశ్వరం అంశం రాజకీయంగానూ కలకలం రేపుతోంది. సీబీఐ విచారణకు సిఫారసు చేయాలని బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సీబీఐ విచారణకు డిమాండ్ చేసిందని గుర్తు చేస్తున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం.. తామే విచారణ చేస్తామని.. లోగుట్టు మొత్తం బయటకు తీస్తామని ప్రకటించింది. ఈ క్రమంలో విజిలెన్స విచారణ ప్రారంభం కావడం రాజకీయవర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది.

# పాలమూరు-రంగారెడ్డిని ఆపొద్దు

(మొదటి పేజీ తరువాయి) చేయాలని సూచించారు. ప్రధాని మోదీతో కేసీఆర్‌కు సత్సంబంధాలు లేకనే ప్రాజెక్టుకు జాతీయ హోదా రాలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారని, ఇప్పుడు ఆయన ప్రధానితో సత్సంబంధాలు పెట్టుకొని జాతీయ హోదా సాధించాలని కోరారు.మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సోదరుడు ఆల శశివర్ధన్ రెడ్డి ఇటీవల మరణించిన నేపథ్యంలో అన్నసాగర్ గ్రామంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. అనంతరం మహబూబ్‌నగర్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. గతంలో రేవంత్ రెడ్డి కోర్టు కేసులతో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేసినా.. తాగునీటి ప్రాజెక్టు కాబట్టి ఆపకుండా రిజర్వాయర్లను పూర్తిచేశామని అన్నారు. ప్రాజెక్టుకు పూర్తిస్థాయి అనుమతులు పొందడంపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించాలని, తద్వారా జాతీయ హోదా వచ్చే అవకాశం ఉంటుందని కవిత సూచించారు. రీటెండర్లంటూ కాలయాపన చేస్తే మరో రెండు పంటలకు నీళ్లు ఆగిపోయే ప్రమాదం ఉందన్నారు. త్వరగా పనులు పూర్తిచేస్తే వచ్చే వర్షకాలంలో నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. కేసీఆర్ సీఎంగా ఉన్న పదేళ్లలో ఏపీ సర్కారు సంగమేశ్వరం వద్ద రాయలసీమ ప్రాజెక్టును నిర్మించే ధైర్యం చేయలేదని, అనుమతిలేని రాయలసీమ ప్రాజెక్టును కేసీఆర్ ఆపారని, రేవంత్ రెడ్డి కూడా ఆ ప్రాజెక్టును కొనసాగించకుండా చూడాలని కోరారు. పక్కనే కృష్ణా నది ఉన్నా కూడా పంటలు పండక ఇక్కడి ప్రజలు వలస వెళ్లే పరిస్థితి ఉండేదని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత పాలమూరు పచ్చబడాల్సిందేనన్న సంకల్పంతో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పనిచేశారని కవిత చెప్పారు. కృష్ణా జలాలను శాశ్వతంగా పాలమూరుకు మళ్లించే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును బీఆర్ఎస్ హయాంలో 90 శాతం పూర్తి చేశారని గుర్తుచేశారు. ఇప్పుడు ఆ ప్రాజెక్టు పరిస్థితి 'ఏనుగు ఎల్లింది.. తోక చిక్కింది' అన్నట్లుగా ఉందని చెప్పారు. 69 టీఎంసీల నీటిని ఎత్తిపోయాలన్న లక్ష్యంతో చేపట్టిన ప్రాజెక్టులో ఐదు రిజర్వాయర్లు ఉన్నాయని, కాలువల పనులు కూడా దాదాపు పూర్తయ్యాయని, నార్లాపూర్లో కేసీఆర్ ట్రయల్ రన్‌ను కూడా ప్రారంభించారని తెలిపారు. మొత్తం ప్రాజెక్టులో కేవలం 10 శాతం పనులే మిగిలి ఉన్నాయని, అవి పూర్తి చేసుకుంటే మరో 10 లక్షల ఎకరాలకు సాగు నీళ్లు అందే ఆస్కారం ఉందని కవిత అభిప్రాయం వ్యక్తం చేశారు. పెండింగ్లో ఉన్న కల్వకుర్తి, నె÷-టటెంపాడు, కోయిల్ సాగర్, బీమా వంటి ప్రాజెక్టులను పూర్తిచేసి మంచి నీటి కొరత లేకుండా చేశామని, 11 లక్షల ఎకరాలకు సాగునీటి సదుపాయం కల్పించామని తెలిపారు. వివిధ కారణాల రీత్యా ఎన్నికల్లో అనుకున్న ఫలితాలు సాధించలేదన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు ఒక అడుగు వెనుకకుపడితే పది అడుగులు ముందుకు లంకించేంత శక్తి ఉంటుందని, గుండె ధైర్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఇకపోతే మహబూబ్ నగర్ జిల్లాకు తనకు ఓ ప్రత్యేక అనుబంధం ఉందని.. కేసీఆర్, ఇక్కడి నుంచి పోటీ చేసిన నాటినుంచి తనకు అనుబంధం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తనకుకు నిజామాబాద్ ఎట్లనో.. మహబూబ్ నగర్ అట్లేనని చెప్పారు. ఇక్కడి ఎంపీగా ఉండే.. కేసీఆర్ తెలంగాణ సాదించాడని... అది చాలా గర్వ కారణమన్నారు. ఈ జిల్లా నుంచి వలసలు ఎట్లా ఆపాలో.. చాలా స్టడీ చేసినమని తెలిపారు. ఇక్కడ సాగు యోగ్య భూమి 35 లక్షల ఎకరాలు ఉండి.. నీరు లేకనే ప్రజలు వలస పోతున్నరని.. ముఖ్యమంత్రి అయిన తర్వాత కేసీఆర్ వెంటనే 11 లక్షల ఎకరాలు సాగులోకి తెచ్చారని చెప్పారు. ఎన్నికలలో మనం ఆశించిన స్థాయిలో ఫలితం రాలేదు.. కానీ మనం ఉద్యమ కారులం.. తప్పు ఎక్కడ జరిగిందో తెలుసుకోవాలి.. పోరాడాలి.. అధైర్య పడాల్సిన పనిలేకుండా ముందుకు సాగాలని కార్యకర్తులకు పిలుపునిచ్చారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనుల్లో 90 శాతం పనులు పూర్తి అయ్యాయి.. మిగతా 10 శాతం పనులు మాత్రమే పూర్తి కావాలని అన్నారు. ఇదే పాలమూరు నుంచి సీఎంగా రేవంత్ రెడ్డి ఉన్నారని.. కానీ, ఈ ప్రాజెక్టు టెండర్లు కాన్సల్ చేస్తామంటున్నారని.. ఎందుకు చేస్తారో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హామీ ఇచ్చినట్లు కొత్త పెన్షన్స్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఊసే లేదని... ప్రభుత్వానికి వంద రోజులు టైమ్ ఇస్తామని.. హామీలు నెరవేర్చకపోతే ప్రజల తరుపున కొట్లాడుతామని హెచ్చరించారు. పార్లమెంట్ లో తెలంగాణ కోసం పోరాడేది కేవలం బీఆర్ఎస్ మాత్రమేనని.. కాబట్టి వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్తులను గెలిపించాలని ఎమ్మెల్సీ కవిత కోరారు.

# విడతలవారీగా రైతుబంధు అమలు

(మొదటి పేజీ తరువాయి) చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ వాళ్ళు హామీలు చేయక పోతే బాగుండు అని బీఆర్ఎస్ నేతలు కోరుకుంటున్నారని భట్టి విక్రమార్క వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... ప్రజాభవన్‌లో ఎవరైనా రోజు ఉదయం 8:30 నుంచి 9:30 వరకు కలవొచ్చని అన్నారు. పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ఏమీ చేయలేదని విమర్శించారు. ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాల ఆయకట్టు ఇస్తామని అన్నారు ఇచ్చారా? అని ప్రశ్నించారు. డబుల్ బెడ్ రూమ్‌లు అన్నారు హామీ గత ప్రభుత్వం ఏమి చేసిందని నిలదీశారు. తాము సంపదని సృష్టిస్తామన్నారు. హైదరాబాద్ లో గతేడాది నిర్వహించిన ఫార్ములా ఈ రేసింగ్ ఒప్పందానికి సంబంధించి విక్రమార్క విమర్శలు చేశారు. ఆ ఈవెంట్ అనేది ఓ కంపెనీకి లబ్ది చేకూర్చడం కోసమే పెట్టారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని పచ్చిగా అమ్మకానికి పెట్టిందని భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఫార్ములా రేసుతో రాష్ట్రానికి వచ్చే లాభం ఏమీ లేదని ప్రశ్నించారు. ఓ కంపెనీకి లబ్ది చేయడం కోసమే ఫార్ములా రేసు నిర్వహించారని.. దాన్ని వ్యాపార సూత్రాలకు విరుద్ధంగా నిర్వహించారని ఆరోపించారు. ఈ రేసుకు రూ.110 కోట్లు కట్టారని.. ఇప్పుడు తాము ఫార్ముల ఈ-రేసు రద్దు చేయడంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని భట్టి విక్రమార్క అన్నారు. ఫార్ములా ఈ రేసింగ్ రద్దు కావడంపై మాజీ మంత్రుల వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని అన్నారు. ప్రభుత్వంపై ప్రజలకు ఎన్నో ఆశలు ఉన్నాయని.. ప్రతిపైసా ప్రజల అవసరాల కోసం మాత్రమే తాము ఖర్చు చేస్తామని వివరించారు. గత ప్రభుత్వ తప్పిదాలను తాము కచ్చితంగా సరిచేస్తామని అన్నారు. తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని భట్టి విక్రమార్క హెచ్చరించారు. సెక్రటరియేట్ బిజినెస్ రూల్స్ ప్రకారం ఫార్ములా ఈ-రేస్‌కు అనుమతి లేదని భట్టి విక్రమార్క అన్నారు. వాళ్లు ఎవరో హైదరాబాద్‌కు వచ్చి వెళ్లడానికి రూ.100 కోట్లు కట్టాలా అని ప్రశ్నించారు. ఇది బిజినెస్ రూల్స్‌కు విరుద్ధమైనదని భట్టి అన్నారు. ప్రతి పైసా రాష్ట్ర ప్రజల అవసరాల కోసం ఖర్చు చేస్తామని స్పష్టం చేశారు. ఫార్ములా ఈ రేస్ నిర్వహించడం వల్ల ఎలాంటి ఆదాయం ఉండదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఒప్పందం ప్రకారం ప్రభుత్వం ట్రాక్ సదుపాయం కల్పించాలని అన్నారు. గత ప్రభుత్వం ట్రై పార్టీ ఒప్పందాన్ని బై పార్టీ అగ్రిమెంట్ గా మార్చిందని భట్టి ధ్వజమెత్తారు. ఫార్ములా ఈ రేస్ కు సంబంధించి ప్రభుత్వం రూ.110 కోట్లు చెల్లించాలని, ఈ రేస్ కు డబ్బులు చెల్లించి అనుమతులు ఇప్పించాలని ఒప్పందంలో ఉందని తెలిపారు. ఈ రేసింగ్ ఈవెంట్ కు సంబంధించిన వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వం విచారణ చేస్తోంది. 2023 ఫిబ్రవరిలో అప్పుడున్న బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ లోని హుస్సేన్ సాగర్ ఒడ్డున ప్రత్యేక ఏర్పాట్లతో ఫార్ములా - ఈ రేసింగ్ నిర్వహించింది. ఈ వ్యవహారంలోనే ఐఏఎస్ అరవింద్ కుమార్‌కు ప్రభుత్వం మంళవారం మెమో జారీ చేసింది. ఫార్ములా ఈ రేసుకు సంబంధించిన అప్పుడు కుదిరిన కాంట్రాక్టులోని కొన్ని అంశాలపై పూర్తిగా వివరణ ఇవ్వాలని ప్రభుత్వం ఆ మెమోలో కోరింది. ఫార్ములా-ఈతో త్రైపాక్షిక లాంగ్ ఫోరమ్ ఒప్పందం ఎందుకు నమోదు చేశారో తెలపాలని వివరణ అడిగింది. ప్రభుత్వ అనుమతి లేకుండా రూ.54 కోట్లను హెచ్ఎండీఏ నుంచి ఫార్ములా ఈ రేసుకు బదిలీ చేశారనే ఆరోపణలు ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌పై ఉన్నాయి.

# ప్రయాణికులకు ఇండిగో షాక్

(మొదటి పేజీ తరువాయి) ఛార్జీలను పెంచుతూ విమానయాన సంస్థ నిర్ణయం తీసుకుంది. వివిధ సేవలకు పేర్కొన్న ఛార్జీలకు సంబంధించిన వివరాలను ఇండిగో సంస్థ తమ అధికారి వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఆ వివరాల ప్రకారం.. 232 సీట్లు ఉన్న ఎయిర్‌బస్ ఏ321 విమానంలో ముందు వరుస విండో సీటు కోసం రూ. 2,000 అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఇక మధ్య సీటు కోసమైతే రూ. 1,500 వరకు వసూలు చేస్తారు. అదే 222 సీట్లు కలిగిన ఏ321, 186 సీట్లు ఉన్న ఏ320, 180 సీట్లు ఉండే ఏ320 విమానాల్లో కూడా ఇవే ధరలు వర్తిస్తాయి. ఇక ఏటీఆర్ విమానాల్లో సీట్లను ఎంచుకునేందుకు అదనంగా రూ. 500 వరకు చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఛార్జీల పెంపును ఏవియేషన్ విశ్లేషకులు అమేయ జోషి ధృవీకరించారు. 'విమానంలో అదనపు లెగ్‌రూమ్‌తో ముందు వరుస సీట్ల ఎంపిక ఛార్జీని ఇండిగో గరిష్టంగా రూ.2000 వరకు పెంచింది. గతంలో ఇది రూ.1500గా ఉండేది' అని తెలిపారు. కాగా సీట్ల ఎంపిక ఛార్జీల పెంపుపై ఇండిగో ఇప్పటివరకు అధికారిక ప్రకటన చేయలేదు.

# ప్రజాపాలన దరఖాస్తుల రోడ్డుపాలు

(మొదటి పేజీ తరువాయి) కమిషనర్ రొనాల్డ్ రోస్ ఆదేశించారు. అనంతరం దరఖాస్తుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరిపై జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ వేటు వేశారు. ఆన్‌లైన్ ఎంట్రీ చేసే క్రమంలో అనవసరంగా బయటివారికి అప్లికేషన్లు ఇచ్చి విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు టీమ్ లీడర్స్‌పై వేటు పడింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ టీమ్ లీడర్, హయత్‌నగర్ టీమ్ లీడర్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వంపై ఎంతో నమ్మకంతో అప్లికేషన్స్ పెట్టుకుంటే, వాటిని జాగ్రతగా అప÷-లోడ్ చేయాలన్నారు. ప్రజలకు సంబంధించిన అప్లికేషన్స్ విషయంలో ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించినా చర్యలు తప్పవని రొనాల్డ్ హెచ్చరిచారు. ఏ ఒక్క అప్లికేషన్ వదలకుండా అప÷-లోడ్ చేయాల్సిందే అని స్పష్టం చేశారు. అరుహులైన వారు అందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని.. ఎవరు సోషల్ మీడియాలో వచ్చే వాటిని నమ్మవద్దని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ వినతి చేశారు. కాగా... బాలానగర్ ఫ్లైఓవర్‌పై ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తులు దర్శనమిచ్చిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. అభయహస్తం దరఖాస్తుల డేటా ఎంట్రీ బాధ్యతను ప్రభుత్వం ఓ ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించింది. ర్యాపిడో వెహికిల్‌పై దరఖాస్తులను తరలిస్తుండగా అవి రోడ్డుపై పడిపోయాయి. రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండలానికి చెందిన దరఖాస్తులుగా గుర్తించడం జరిగింది. ప్రజాపాలన దరఖాస్తులు రోడ్డు పాలయ్యాయని వస్తున్న విమర్శల నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. దరఖాస్తులు రోడ్డుపాలైన విషయంపై జీహెచ్ఎంసీ కమిషనర్‌ను మంత్రి వివరణ కోరారు. దీనిపై మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో నిబంధనలకు వ్యతిరేకంగా ఉద్యోగం పొందిన వారంతా వెంటనే రాజీనామా చేయాలన్నారు. బీఆర్ఎస్ అండతో ప్రభుత్వ శాఖలలో దొడ్డి దారిన ఉద్యోగులంతా వెళ్లిపోవాలన్నారు. ఈ అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్ళి విచారణ చేయాలని కోరనున్నట్లు తెలిపారు. తెలంగాణలో నిజమైన నిరుద్యోగులకు ఉద్యోగాలు దక్కాలన్నారు. అన్ని శాఖల్లో విచారణ జరగాలని తెలిపారు. ఎంపీ సంతోష్ చెల్లి కూడా భూనిర్వాసితుల కోటాలో ప్రభుత్వ భూమి తీసుకున్నారని.. అలాంటి వారు కూడా భూమి ఇచ్చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన హయత్ నగర్ సూపరింటెండెంట్ మహేందర్ ను సస్పెండ్ చేశారు. మరో చోట కుత్బుల్లాపూర్ లోనూ అభయహస్తం దరఖాస్తులు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో కనిపించడంతో సంబంధిత అధికారిపై వేటు వేశారు. ప్రజలు..ప్రభుత్వంపై ఎంతో నమ్మకంతో అప్లికేషన్స్ పెట్టుకుంటే.. వాటిని జాగ్రత్తగా అప÷-లోడ్ చేయాలని కమిషనర్ హెచ్చరించారు. ఏ ఒక్క అప్లికేషన్ వదలకుండా అప్లోడ్ చేయాలని ఆదేశించారు. అర్హులైన వారు అందరికీ ప్రభుత్వ పథకాలు అందుతా యన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మొద్దని సూచించారు. ప్రజాపాలన దరఖాస్తులన ఆన్ లైన్ లో అప÷-లోడ్ చేస్తున్నారు.కోటి 25లక్షల అప్లికేషన్లను 30 వేల మంది జనవరి 30 వరకు ఆన్ లైన్ లో ఎంట్రీ చేయనున్నారు.

# దరఖాస్తుల కంప్యూటీకరణతో జాప్యం: బండి

(మొదటి పేజీ తరువాయి) ప్రకారం చూస్తే వచ్చే మార్చి, ఏప్రిల్ లో పార్లమెంట్ ఎన్నికలు జరగబోతున్నాయి. అంతకంటే ముందే ఫిబ్రవరిలోనే ఎన్నికల కోడ్ వచ్చే అవకాశముంది. ఈ విషయం తెలిసి కూడా దరఖాస్తుల కంప్యూటరీకరణ, క్షేత్రస్థాయి పరిశీలన పేరుతో ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా కాలయాపన చేయడమంటే డ్రామాలాడటమేనని పేర్కొన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలోని వెంకటంపల్లి గ్రామానికి వచ్చిన బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఆరు గ్యారంటీల పేరుతో కాలయాపన చేస్తూ డ్రామాలు చేస్తే ప్రజలు హర్షించరనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.

# షకీల్ కొడుకు సోహైల్‌కు ఊరట

(మొదటి పేజీ తరువాయి) బదులిచ్చారు. కేసు తదుపరి విచారణను కోర్టు ఈ నెల 24కు వాయిదా వేసింది. కాగా పంజాగుట్టలోని ప్రజాభవన్ వద్ద గత డిసెంబర్ 23న సోహైల్ కారు బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. ప్రజాభవన్ ముందున్న బారికేడ్లను సోహైల్ కారు ఢీ కొట్టింది. ఘటన సమయంలో కారులో ఇద్దరు యువకులు, ముగ్గురు యువతులు ఉన్నారు. ఘటన తర్వాత కేసు నమోదు చేసిన పోలీసులు సోహైల్ పేరును ఎఫ్ఐఆర్‌లో చేర్చలేదు. దీనిపై విమర్శలు రావడంతో పంజాగుట్ట సీఐని హైదరాబాద్ పోలీసు కమిషనర్ సస్పెండ్ చేశారు. అప్పటికే దుబాయ్ పారిపోయిన సోహైల్‌ను అరెస్టు చేసేందుకు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు.

# ప్రజలు బిఆర్ఎస్‌ను తిరస్కరించలే

(మొదటి పేజీ తరువాయి) ఖమ్మం పార్లమెంట్ నియోజక వర్గస్థాయి సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. 39 ఎమ్మెల్యే సీట్లను గెలవడంతో పాటు 11 స్థానాలు అత్యల్ప మెజారిటీతో చేజారిపోయామన్నారు. ప్రజల్లో ఉన్న అసంతృప్తికి కారణాలు చర్చించుకుని.. సమీక్షించుకుని ముందుకు సాగుతామని తెలిపారు. వాగ్దానం చేసిన దానికి భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో అసహనం ప్రారంభమైంది. ప్రజల విశ్వాసాన్ని స్వల్పకాలంలో కోల్పోయే లక్షణం కాంగ్రెస్ పార్టీ సొంతం. 1989 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీని తిరస్కరించి కాంగ్రెస్‌ను గెలిపించారు. కేవలం ఏడాదిన్నర స్వల్పకాలంలోనే కాంగ్రెస్ పార్టీ మీద జనం విశ్వాసాన్ని కోల్పోయారు. నాటి లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం పాలయ్యింది. ఆ ఎన్నికల్లో అదే ప్రజలు టీడీపీని తిరిగి భారీ మెజారిటీతో గెలిపించారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలుపుకునే నిజాయితీ చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి ఉండదు. గత నెల రోజుల ఎన్నికల అనంతర పరిణామాలను పరిశీలిస్తే మరోసారి ఇది రుజువైంది. ప్రజలకిచ్చిన వాగ్దానాల అమలు కోసం కాంగ్రెస్ పార్టీ మీద బీఆర్ఎస్ వత్తిడి తెస్తోంది' అని కేటీఆర్ అన్నారు. ఖమ్మం జిల్లాలో నేతల మధ్య విభేదాలు ఎక్కువ అయ్యాయని.. అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు ఓడి పోయామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా అన్నారు. సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఇక నుంచి నేతల మధ్య వర్గ విభేదాలు పక్కన పెట్టి రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని.. లేకపోతే పార్టీకి మరింత నష్టం వాటిల్లుతుందని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.

# షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు

### మరోమారు ప్రధానిగా మోడీ

### హామీలు అమలు చేయకుంటే బిఆర్ఎస్ గతే

### కాంగ్రెస్‌కు బండి సంజయ్ హెచ్చరిక



వేములవాడ,జనవరి9(సమసమాజం): షెడ్యూల్ ప్రకారం వచ్చే మార్చి, ఏప్రిల్ లో పార్లమెంట్ ఎన్నికలు జరగబోతున్నాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ అన్నారు. అంతకంటే ముందే ఫిబ్రవరిలోనే ఎన్నికల కోడ్ వచ్చే అవకాశముంది. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలోని వెంకటంపల్లి గ్రామానికి వచ్చిన సంజయ్ మీడియాతో మాట్లాడుతూ...బిజెపి ఈ ఎన్నికల్లో భారీ విజయం సాధిస్తుందని అన్నారు. మరోమారు మోడీ ప్రధాని అవుతారని అన్నారు. 'భారత్ ను, ప్రధా మోదీని దూషిస్తే ఫలితాలు ఎట్లుంటాయో మాల్దీవుల ప్రభుత్వానికి రుచి చూపించిన భారతీయులకు హ్యాట్సాఫ్ చెప్పారు. హామీలు అమలు చేయకుంటే బిఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని అన్నారు. ఇకపోతే ఎన్నికల షెడ్యూల్ రానుందని తెలిసీ ఆరు గ్యారెంటీల దరఖాస్తుల కంప్యూటరీకరణ, క్షేత్రస్థాయి పరిశీలన పేరుతో 6 గ్యారంటీలను అమలు చేయకుండా కాలయాపన చేయడమంటే డ్రామాలాడటమే అని ప్రభుత్వంపై బండి సంజయ్ ఫైర్ అయ్యారు. 6 గ్యారంటీల పేరుతో కాల యాపన చేస్తే ప్రజలు హర్షించరనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. తాము నిర్మాణాత్మకంగా మాట్లాడుతున్నామన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా అహంకార పూరితంగా వ్యవహరిస్తే బీఆర్ఎస్ నేత్తలకు పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందనే విషయాన్ని గుర్తుంచుకో వాలని హెచ్చరించారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన తెలంగాణను ఎట్లా గట్టెక్కిస్తారో, 6 గ్యారంటీలను ఎట్లా అమలు చేస్తారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఒక్కో వ్యక్తిపై లక్షన్నర రూపాయల అప్పు ఉందన్నారు. రేషన్ కార్డు ప్రాతిపదికగా 6 గ్యారంటీలను అమలు చేస్తామం పేదలకు న్యాయం జరగదని, వెంటనే కొ రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. సంక్షే పథకాల నిధులకు కేంద్ర సాయం అమ రమన్నారు. కేంద్రంలో మళ్లీ రాబోయే బీజేపీ ప్రభుత్వమేనన్నారు. అదనపు నిధుల రావాలంటే రాష్ట్రం నుంచి అత్యధిక బీజేపీ ఎంపీలను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లన నియమించి కనీస సౌకర్యాలు కల్పించాల ని డిమాండ్ చేశారు.

# జైలు నుంచి బయటపడే ఎత్తుగడ

### కడుపులో మేకులు దాచిన ఖైదీ

### ఉస్మానియాలో చికిత్సతో తొలగింపు

హైదరాబాద్,జనవరి9(సమసమాజం): జైలులో నాలుగు గోడల మధ్య ఉండలేక ఎలాగైన బయటపడాలని ప్లాన్ వేశాడు ఓ ఖైదీ. అయితే, అది కాస్త అతని ప్రాణం మీదకు వచ్చింది. నగరంలోని చంచల్ గూడ జైలులో ఓ ఖైదీ అస్వస్థతకు గురికావడంతో... జైలు సిబ్బంది ఆ ఖైదీని చికిత్స కోసం వెంటనే ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అయితే, సదరు ఖైదీకి ట్రీట్మెంట్ చేస్తూ వైద్యులు షాకయ్యారు. ట్రీట్మెంట్ ఎగ్జామినేషన్ చేసి కడుపులో మెటల్ నెయిల్స్, టేపులను వైద్యులు గుర్తించారు. దీంతో ఎండోస్కోపీ ఫారెన్ బాడీ రిమూవల్ ట్రీట్మెంట్ ద్వారా మెటల్ నెయిల్స్, పొట్లాలను తొలగించారు. ప్రస్తుతం ఖైదీ ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. కడుపులో ఉన్న టేపులు, మెటల్ నెయిల్స్ ను విజయవంతంగా తొలగించిన వైద్యుల బృందాన్ని ఉస్మానియా హాస్పిటల్ సూపరిడెంట్ నాగేంద్ర అభినందించారు. అయితే, జైల్ నుంచి బయటకు వెళ్లాలనే ఉద్దేశ్యంతోనే ఖైదీ సోహెల్.. ఈ విధంగా చేసినట్లు తెలుస్తోంది.

# పందెం కోళ్లను ఆపగలమా?



విజయవాడ,జనవరి9(సమసమాజం): ఏటా సంక్రాంతి పండగకు ముందు కోడిపందాలపై వివాదం చెలరేగు తూనే ఉంది. తమిళనాట జల్లికట్టు... మనదగ్గర కోడిపందాలు వివాదం సృష్టిస్తూనే ఉన్నాయి. తాజాగా ఈ యేడు కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ కోడి పందేలకు అడ్డుకట్ట వేయాల్సిందే అన్న అభిప్రాయాలు ఉన్నాయి. సంక్రాంతి పండగకు కోడి పందేలు నిర్వహించరాదని హైకోర్టు గతంలో ఇచ్చిన ఉత్తర్వులకు అనుగుణంగా ఆదేశాలు ఉంటాయని అంటున్నారు. తమిళనాట జల్లికట్టుకు లేని ఆంక్షలు కోడి పందాలకు ఎందుకని కొందరు వాదిస్తున్నారు. అసలు పందేలు ఉంటాయా ఉండవా అన్న సందేహం మరోమారు తెరపైకి వచ్చింది. అయితే కోనసీమ వాసులను ఎవరిని అడిగినా కోడిపందెం లేనిదే సంక్రాంతి లేదంటారు. కోడిపందాల మజా అంటేనే పండగ అంటారు. తమిళనాడు వాసులకు జల్లికట్టు కూడా అలాంటిదే. గతంలో జల్లికట్టుకు సంబంధించి ఎంత రాద్ధాంతం జరిగిందో ప్రజలు మరచిపోయి ఉండరు. సంక్రాంతి సందర్భంగా కోడిపందేల నిర్వహణ విషయమై ఏటా ఎవరో ఒకరు కోర్టుకు పోవడం దానిపై ఉత్తర్వులు తెచ్చుకోవడం పరిపాటిగా మారింది. ఈ ఏడాది పరిస్థితులు ఎలా ఉంటాయో అన్నది ఇప్పుడు అందరిలో ఆందోళన కలిగిస్తోంది. ఏటా కోడి పందేలు ఒక మెగా ఈవెంట్ లా మారిపోతున్నాయి. పందేలు నిర్వహిస్తున్న ప్రాంగణం అంతా బస్సులు, కార్లతో నిండిపోవడం చూస్తే, ఎంత పెద్దఎత్తున పందేలు నిర్వహిస్తున్నారో అర్థం అవుతుంది. ఏటా జరుగు తున్న తంతును గమనిస్తే పెద్ద ఎత్తున కోడిపందాల నిర్వహిస్తున్నారని అర్థం చేసుకోవచ్చు. కోడి పందేలు నిర్వహిస్తున్న ప్రాంతాలపై అధికారులు దాడులు చేయడం కూడా ఏటా పరిపాటి వ్యవహారంగానే సాగుతోంది. బరులు లేకుండా కత్తి కట్టకుండా పందాలు నిర్వహించుకుంటే అభ్యంతరం లేదని గతంలో ఆదేశాలు కూడా వచ్చాయి. ఇదంతా మామూలే అన్న ధరోణిలో ఛోటామోటా నేతలు ఉన్నారు. అందుకే సంక్రాంతి కోడి కోసం ఎవరి ఏర్పాట్లలో వారున్నారు. ఎవరికి వారు సర్దుకు చెప్పుకుని పందెం కోళ్లను రెడీ చేస్తున్నారు. అందుకే సంక్రాంతి పందెం కోడి కూయబోతోంది. మరోవైపు పందాలపై ఇప్పటి నుంచే నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు పోలీసులు ప్రకటించారు. ముందస్తు అరెస్టులు చేస్తామని అంటున్నారు. పందాలు నిర్వహించవద్దంటూ విస్తృత ప్రచారం చేస్తున్నారు. మరోవైపు కోడి పందేల నిర్వాహకులు మాత్రం ఇప్పటికే అన్ని ప్రాంతాల్లోనూ వీటి నిర్వహణకు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నట్లు కనిపిస్తోంది. ప్రధానంగా డెల్టా, మెట్ట ప్రాంతాల్లోని నిర్వాహకులు పైరవీలు ప్రారంభించారు. సంక్రాంతి పండగ సందర్భగా జరిగే కోడిపందాలకు పశ్చిమ పెట్టింది పేరు. ఇక్కడ ఎన్ని అవాంతరాలు ఉన్నా పందాలు జరిగి తీరాల్సిందే అన్న రీతిలో సాగుతున్నారు. కోర్టు ఆంక్షలు ఉన్నా, పోలీసుల నిఘా పెరిగినా బరులు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో బరులను సిద్ధం చేస్తున్నారు. ఓ పక్క పోలీసు యంత్రాంగం హెచ్చరికలు చేస్తున్నా.. మరోపక్క నిర్వాహ కులు బహిరంగం గానే ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. సంక్రాంతి మూడు రోజులు 13 వ తేదీ నుంచి 15వ తేదీ వరకు వివిధ ప్రాంతాల్లో లాడ్జిలు నిండిపోతాయి. గతేడాది కోడి పందాలు నిలువరించేందుకు భోగి పండుగ రోజు పోలీసులు విశ్వ ప్రయత్నం చేసినా చివరకు రాజకీయ నాయకుల ప్రభావం ముందు నిలవలేక చేతులెత్తేశారు. ఈ ఏడాది కూడా అదే జరుగుతుందనే ప్రయత్నాల్లో పందెంరాయుళ్లు ఉన్నారు. అనేక ప్రాంతాల్లో ఇప్పటికే ప్రత్యేకంగా కోళ్లను పెంచి వాటికి ప్రత్యేక తర్ఫీదునిస్తున్నారు. సంక్రాంతి సంప్రదాయం ముసుగులో కోడిపందేలు నిర్వహించే ప్రాంతాల్లో కోడి పందేలు లేకపోతే పండగ సరదా ఏముందన్న వాదన ఉంది. ఎన్ని అవాంతరాలు ఎదురైనా భోగి రోజు మాత్రం కోడికి కత్తి కట్టాల్సిందే. ఇతర జిల్లాల నుంచి వచ్చే పందేగాళ్లకు తగిన సమాచారాన్ని ఎప్పటి కప్పుడు చేరవేస్తున్నారని తెలుస్తోంది. ఆయాచోట్ల బరులను లోపాయకారిగా సిద్ధం చేస్తున్నారు. రాజకీయ నేతల అండదండలతో నియోజకవర్గం వ్యాప్తంగా మండలాల్లోని పలు గ్రామాల్లో కోడిపందేలు ఆడించేందుకు స్థానిక నాయకులు వేగంగా తమ ప్రయత్నాలు ప్రారంభించారు. హైకోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వం ఏ విధంగా అడ్డుకట్ట వేస్తుందో చూడాలి.

# సంగీత దర్శకుడు రషీద్ ఖాన్ కన్నుమూత



ముంబై,జనవరి9(సమసమాజం): సినీ ఇండస్ట్రీలో విషాదం నెలకొంది. ప్రముఖ సంగీత దర్శకుడు రషీద్ ఖాన్(55) కన్నుమూశారు. గతనెల కోల్‌కతాలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేరిన ఆయన మంగళవారం తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన ప్రొస్టేట్ క్యాన్సర్‌కు చికిత్స పొందుతూ మరణించినట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్‌లోని బదౌన్‌లో జన్మించిన రషీద్ ఖాన్ జబ్ వి మెట్ అనే బాలీవుడ్ చిత్రంలోని ఆవోగే జబ్ తుమ్ అనే పాటతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. కాగా.. కళారంగంలో ఆయన సేవలకు గానూ భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం, 2006లో సంగీత నాటక అకాడమీ పురస్కారం లభించింది. 2022లో పద్మభూషణ్ అవార్డ్ ప్రదానం చేసింది.

# ఉద్యోగాల భర్తీకి చర్యలు: జీవన్ రెడ్డి

హైదరాబాద్,జనవరి9(సమసమాజం): టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యుల రాజీనామాలు వెంటనే ఆమోదించాలని గవర్నర్‌కి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు లేఖ కూడా రాయనున్నారు. గాంధీభవన్‌లో జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. నెల రోజులు గడుస్తున్నా టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యుల రాజీనామాలు గవర్నర్ ఆమోదించలేదని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగాల భర్తీలో బీఆర్ఎస్ ఘోరంగా విఫలమైందన్నారు. ఉద్యోగాల భర్తీకి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. టీఎస్‌పీఎస్సీ బోర్డు అనేక అవకతవకలకు పాల్పడిందని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. బోర్డు తప్పిదాలను గత ప్రభుత్వం కప్పిపుచ్చిందన్నారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్ లేకపోవడం వల్ల ఉద్యోగాల భర్తీపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోతున్నామని జీవన్ రెడ్డి తెలిపారు.

# ఎయిర్ ఇండియా విమానంలో సాంకేతిక లోపం

### అత్యవసరంగా కోల్‌కతా విమానాశ్రయంలో దింపివేత

న్యూఢిల్లీ,జనవరి9(సమసమాజం): సాంకేతిక సమస్య కారణంగా ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం కోల్‌కతా విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. కోల్‌కతా-భువనేశ్వర్- బెంగళూరు విమానం సోమవారం సాయంత్రం 5:10 గంటలకు కోల్‌కతా నుంచి బయల్దేరింది. అయితే టేకాఫ్ అయిన అరగంట తర్వాత అంటే 5:40 గంటలకు విమానం గాల్లో ఉండగా ఏదో పగిలిన శబ్దం వచ్చినట్లు ప్రయాణికులు పేర్కొన్నారు. దీంతో అప్రమత్తమైన పైలట్ ముందుజాగ్రత్తగా విమానాన్ని అత్యవసర ల్యాండింగ్ కోసం ఎయిర్ కంట్రోల్ అధికారులను కోరారు. వారి అనుమతితో విమానాన్ని కోల్‌కతాకు తిరిగి మళ్లించారు. సాయంత్రం 6 గంటల సమయంలో విమానం కోల్‌కతా ఎయిర్‌పోర్ట్‌లో సురక్షితంగా ల్యాండ్ చేశారు. ఎయిర్‌లైన్స్‌కు చెందిన అధికారులు, సిబ్బంది విమానంలో సాంకేతిక లోపానికి గల కారణాలను పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. ఇక ఎయిర్‌లైన్స్ అధికారులు ప్రయాణికుల కోసం ప్రత్యేక విమానాన్ని ఏర్పాటు చేశారు. రాత్రి 8 గంటలకు ప్రత్యేక విమానం కోల్‌కతా ఎయిర్‌పోర్ట్ నుంచి బయల్దేరినట్లు ఎయిర్‌పోర్ట్ అధికారులు వెల్లడించారు.

# కుమారుడి పెళ్లికి గవర్నర్‌ను ఆహ్వానించిన షర్మిల

హైదరాబాద్,జనవరి9(సమసమాజం): ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన వైఎస్ షర్మిల తన కొడుకు రాజారెడ్డి పెళ్లి పనుల్లో బిజీబిజీగా ఉన్నారు. ఇరు రాష్ట్రాలకు చెందిన ప్రముఖులను ఆహ్వానిస్తున్న ఆమె మంగళవారం తెలంగాణ గవర్నర్ తమిళిసై నివాసానికి వెళ్లారు. రాజ్‌భవన్‌కు వెళ్లి తన కుమారుడి వివాహానికి రావాల్సిందిగా గవర్నర్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇద్దరూ హృదయపూర్వకంగా పలకరించుకున్నారు. కాసేపు మాట్లాడుకు న్నారు.

Edited, Printed, Published & owned by *GOSUKONDA PRUDHVIRAJU*, Published From, Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, TELANGANA,
Printed at *Panidhar PUBLICATIONS.* Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, ***Editor: GOSUKONDA PRUDHVIRAJU***,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in